## శుక్రవారం ప్రదక్షణ కార్ఢ్ ప్రారంభించిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరికిషన్..



విభారే న్యూస్ నవంబర్ 21 ఎమ్మిగనూరు. శుక్రవారం రోజు వాసవి మహిళా మండలి డోన్ వారిచే ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు హరికిషన్ చే ప్రదక్షణ కార్డ్స్ ప్రారంభించడం జరిగింది భక్తుల ద్వారా అమ్మవారికి భక్తులచే 11,11,116-00 ప్రదక్షణ లు సమర్పణ వచ్చే సంవత్సరం వాసవి జయంతి కి (29/04/2026 పూర్తి చేయాలి ఎలా అంటే వయసుతో సంబంధం లేకుండా ఎవరైన సరే ఒక్కొక్కరు ఎన్ని సారు అయినా పర్వాలేదు ఒక్కొక కార్డ్ 27 ప్రదక్షిణలు ( వాసవాంబాయే నమః అనుకుంటూ) ఉంటాయి ఒక్క రోజులో ఎన్ని కార్డ్స్ అయినా ఉపయోగించ వచ్చు ఎన్ని రోజులు ఆయన తీర్గవచ్చు ఒక కార్డ్ పూర్తి అయిన వెంటనే పూర్తి చేసి డబ్బాలో వేయ వలెను( ప్రదక్షణ చేసే సమయంలో సెల్ ఫోన్ వాడరాదు) వాసవి జయంతి రోజున ఈ కార్డ్స్ అన్ని అమ్మవారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజ జరిపించి కొంత మందికి లక్కీ డిప్ ద్వారా బహుమతి ఇవ్వబడును దయచేసి ఈ కార్యక్రమము తెలియని వారికి తెలియ పరిచి కార్యక్రమము దిగ్విజయం చేద్దాం అని ఈ సందర్భము గా పిలుపు నిచ్చారు.

## మార్గశిర మాసం తొలి శుక్రవారం ను పురస్కరించుకొని జంబులమ్మకు ప్రత్యేక పూజలు..



విభారే న్యూస్ నవంబర్ 21 ఎమ్మిగనూరు..విశ్వావసునామ సంవత్సరం దక్షిణాయనం మార్గశిర మాసం పాడ్యమి శుక్లపక్షమి శుక్రవారం శ్రీశ్రీశ్రీ జమ్ములమ్మ దేవి అమ్మవారి పూజ అలంకరణ,ఈరోజు సాయంకాలం ఏడు గంటల 30 నిమిషాలకు అమ్మవారు ఆలయం నందు కుంకుమార్చన కార్యక్రమం కలదు. కావున భక్తులందరూ హాజరయ్యి కార్యక్రమమును విజయవంతంగా నిర్వహించారు.

## అమావాస్యని పురస్కరించుకొని చండీ హోమం నిర్వహించిన అర్చకులు వెంకటరామ్ స్వామి..



విభారే న్యూస్ నవంబర్ 21 ఎమ్మిగనూరు..గురువారం కార్తీక అమావాస్యను పురస్కరించుకొని కోడుమూరు పట్టణమునందు చండీ హోమం నిర్వహించారు. ఎమ్మిగనూరు శ్రీ కోటా ఈశ్వర స్వామి దేవస్థానం అర్చకులు వెంకటరామ్ స్వామి కోడుమూరు పట్టణం నందు చండీ హోమమును నిర్వహించారు. హోమము నందు భక్తులు కోడుమూరు పట్టణ వాసులు భక్తి శ్రద్ధలతో హోమము నందు పాల్గొని కార్యక్రమమును నిర్వహించారు.

## జడ్పీ హైస్కూల్ పై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ--

### అపరిశుభ్రతపై తీవ్ర ఆగ్రహం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-నంద్యాల పట్టణంలోని నందమూరినగర్ జిల్లా పరిషత్ హైస్కూల్ ను జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్లు పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పరిసర ప్రాంతాలు తీవ్రంగా అపరిశుభ్రంగా ఉండటం, మరుగుదొడ్లు శుభ్రంగా నిర్వహించకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరుగుదొడ్ల దుస్థితి కారణంగా విద్యార్థులు బయటకు వెళ్లాల్సి వస్తోందని వారు తెలిపారు.

# మత్స్యకారుల సంక్షేమానికి పటిష్ట చర్యలు--

### చేపల ఉత్పత్తి పెంపుపై-
### కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి హామీ--
### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా-

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21:జిల్లాలో మత్స్యకారుల సంక్షేమానికి అన్ని విధాల చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ మత్స్య దినోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.జిల్లాలో ప్రస్తుతం 65 వేల మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి సాగుతుండగా, దాన్ని 80 వేల మెట్రిక్ టన్నులకు పెంచేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. 330 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో కేవలం 110 ట్యాంకుల్లోనే చేపల పెంపకం జరుగుతుండగా, మిగిలిన చెరువులు, రిజర్వాయర్లలోనూ




చేపల సాగు విస్తరించి మత్స్యకారులకు మెరుగైన ఉపాధి కల్పిస్తామని చెప్పారు.ఫిష్ నర్సరీల అభివృద్ధి ద్వారా జిల్లాలోనే చేప పిల్లల ఉత్పత్తి పెంచి మత్స్యకారులకు అందిస్తామని తెలిపారు. మత్స్య సొసైటీల్లో సభ్యత్వం కోసం అవసరమైన నైపుణ్యాలపై శిక్షణ అందించి తమ జీవన ప్రమాణాలు మెరుగుపర్చుకోవాలని సూచించారు. సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూనే పిల్లలను చదివించి భవిష్యత్తును బలోపేతం చేయాలని పేర్కొన్నారు.మత్స్యకారుల అభ్యర్థన మేరకు జిల్లాలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని, 50 ఏళ్లు పూర్తైన మత్స్యకారులకు పెన్షన్లపై ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్ణయం తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. చేపల వినియోగం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ జి. హీరానాయక్, ఫిరోజ్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రామాంజనేయులు, రాష్ట్ర బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ మల్లికార్జున, నంద్యాల జిల్లా బెస్త సంఘం అధ్యక్షులు వైవి సుబ్బయ్య, రాష్ట్ర బెస్త సంఘం ప్రధాన కార్యదర్శి రమణయ్య, బెస్త సంఘం గౌరవాధ్యక్షులు మార్కెట్ ప్రసాద్, మత్స్యశాఖ సిబ్బంది, మత్స్యకారులు పాల్గొన్నారు.

# రవాణా శాఖలో కఠిన ఆదేశాలు--

### ఆన్‌లైన్ దరఖాస్తులకు వేగం--
### ఏజెంట్ల దందాకు బ్రేక్---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-నంద్యాల రవాణా శాఖ కార్యాలయంలో జిల్లా రవాణా అధికారి జి.వి. శివారెడ్డి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. సిబ్బంది పనితీరును మెరుగుపరచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆలస్యం లేకుండా త్వరగా ఆమోదించాలని, సాధారణ దరఖాస్తులు 24 గంటల్లోపు




పూర్తి చేయాలని సూచించారు. కార్యాలయానికి వచ్చే దరఖాస్తుదారులతో మర్యాదగా మాట్లాడి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు.ఆటోనగర్ రోడ్డులో ఏజెంట్లమని చెప్పుకుని ప్రజలను ఇబ్బంది పెడుతున్న 11 మందిని హెచ్చరించి వెంటనే పరిసర ప్రాంతాల నుంచి తొలగించాలని ఆదేశించారు. మాట వినని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సర్వీస్ ఛార్జ్ తప్ప ఇతర రుసుములు చెల్లించవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.వాహన్ పోర్టల్ ద్వారా మొబైల్ నుంచే దరఖాస్తు చేసి ఫీజు డిజిటల్ రూపంలో చెల్లించవచ్చని తెలిపారు. రవాణా శాఖ సేవలన్నీ నగదు రహితంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఫిట్నెస్ సర్టిఫికెట్ నవీకరణల బాధ్యతను నంద్యాల బైపాస్‌లోని ప్రైవేట్ ఏటీఎస్ కేంద్రానికి అప్పగించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పొదుపు మహిళలకు తక్షణ న్యాయం--

### నిధులు కాజేసిన వ్యక్తి ఆస్తులు జప్తు చేయాలి--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం కొలిమిగుండ్ల మండలం అంకిరెడ్డిపల్లె గ్రామంలో పొదుపు సంఘాల మహిళలను మోసం చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకుని, అతని ఆస్తులను జప్తు చేసి బాధితులకు అందజేయాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు జి లక్ష్మీదేవి, పట్టణ కార్యదర్శి పి సుశీలమ్మ డిమాండ్ చేశారు.గ్రామంలో 15 సంఘాలకు చెందిన మహిళలు ఏపీజీబీ బ్యాంకు ద్వారా రుణాలు తీసుకుని, ప్రతినెల గ్రామానికి చెందిన సి ఎస్సీ నిర్వహించే వ్యక్తికి క్రమంగా చెల్లింపులు చేస్తూ వచ్చారని తెలిపారు. అయితే సదరు వ్యక్తి బ్యాంకులకు జమ చేయకుండా నిధులను స్వంత అవసరాలకు మళ్లించుకున్నట్లు ఆరోపించారు. బ్యాంకు అధికారులు మహిళల వద్దకు వచ్చి విచారణ చేపట్టే వరకు విషయం బయటకు రాలేదని పేర్కొన్నారు.న్యాయం కోసం బాధిత మహిళలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వద్దకు వెళ్లినా స్పష్టమైన స్పందన లభించలేదని, బ్యాంకుల ఒత్తిడితో మహిళలు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వం, పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి పొదుపు మహిళలకు భరోసా కల్పించాలని వారు కోరారు.




# కలెక్టర్ కు ఘన సన్మానం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-ప్రపంచ మత్స్యశాఖ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం గౌరవ అధ్యక్షులు మార్కెట్ ప్రసాద్ దంపతులు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా కు షాలువ కప్పి మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడిన సంఘ నాయకులు మత్స్యకారుల సమస్యలపై కలెక్టర్ తీసుకుంటున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. చేపల పెంపకం విస్తరణ, మత్స్యకారుల సొసైటీల బలోపేతం, ఫిష్ నర్సరీల అభివృద్ధి తదితర చర్యలతో మత్స్యకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహకారం కొనసాగించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సంఘ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, మండల స్థాయి నాయకులు, సభ్యులు పాల్గొని కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపారు. మత్స్యకారుల హక్కుల పరిరక్షణకు సంఘం ఎల్లప్పుడూ చురుకుగా పనిచేస్తుందని స్పష్టం చేశారు.కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి జీవనోపాధి పెంపునకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. చేపల ఉత్పత్తి పెంపు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కోసం ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు.

# టిడ్కో ఇళ్ల పరిశీలన---

### మంత్రి ఎన్ఎండి ఫరూక్ సందర్శన--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి నవంబర్ 21-నంద్యాల పట్టణ సమీపంలోని అయ్యలూరు గ్రామంలో ఉన్న టిడ్కో గృహాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కావాలని టిడ్కో గృహాలను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. గృహాలు పూర్తయితే గౌరవనీయులు చంద్రబాబు నాయుడు గారికి మరియు తెలుగుదేశం ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే ద్వేషంతోనే పనులను అర్ధాంతరంగా నిలిపివేశారని విమర్శించారు.లబ్ధిదారుల పేర మీద బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి ఆ నిధులను పక్కదారి పట్టించారని, ఫలితంగా లబ్ధిదారులకు గృహాలు అందకపోగా వారిపై రుణాల భారం మోపబడిందని పేర్కొన్నారు. అర్హులైన పేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల పక్షాన నిలబడి లబ్ధిదారులపై పడిన భారం ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారని మంత్రి చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమస్యల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టిందని పేర్కొన్నారు.రాబోయే కాలంలో లక్ష టిడ్కో గృహాలను అర్హులైన పేదలకు అందించేలా స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, పూర్తి పారదర్శకతతో గృహాల కేటాయింపు జరుగుతుందని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఎంఈ గుర్రప్ప, టిడ్కో హౌసింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**